వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 27 సెప్టెంబర్ 2023

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్

బద్వేల్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

బద్వేలు పట్టణ అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, గంజాయి లాంటివి వాటిపై నిఘా ఉంచాలన్నారు . చైల్డ్ మ్యారేజెస్, 'దిశ' యాప్ పై మహిళలకు అవగాహన కల్పించాలని, మహిళలపై జరిగే నేరాలు, ఆన్‌లైన్, సైబర్ మోసాలు పై ప్రజల్లో అవగాహన కల్పించవలసింది. తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఇన్ ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్.పి వంశీధర్ గౌడ్, బద్వేలు అర్బన్ సి.ఐ యుగంధర్, రూరల్ సి.ఐ సుదర్శన్ ప్రసాద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

వేంపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

వేంపల్లె జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణమ్మ తెలిపారు. తమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న చంద్రిక, కావ్య, 8వ తరగతి చదువుతున్న పల్లవి, జయశ్రీ, 9వ తరగతి చదువుతున్న జాహ్నవిలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎంతో పాటు పీడీ విజయభారతి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థినులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌లో దాగిన

విలువైన సమాచారం గుట్టేమిటి తిరుమలేశా..

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఏపీఎండీసీ సంస్థ ఎంతో మందికి ఉపాధి ఉద్యోగ, జీవనోపాధి కల్పించి ఎందరినో సమాజంలో పలుకుబడి ఆర్థికంగానూ సామాజికంగానూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందినందుకు కల్పవృక్షంగా అందరికీ అందుబాటులోకి వచ్చి ఉపాధినిచ్చింది. అయితే కొంత మంది అధికారులతో ఏపీఎండీసీ సంస్థకే మచ్చ తేవడంతో పాటు సంస్థ ఖజానాకు తూట్లు పొడుస్తున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. ఏపీఎండీసీ మంగంపేట సంస్థలో పనిచేస్తున్న సర్వేయర్ గత 20 సంవత్సరాలుగా సంస్థలు పనిచేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించి కన్నతల్లి పాలు తాగి ద్రోహం చేసినట్లు ఎంతో నమ్మకంతో కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకు మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే 62 సంవత్సరాలు వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు రెండు సంవత్సరాలు పెంచుతూ లేకుండా ఉద్యోగాలు కొనసాగించేది. వీటికి భిన్నంగా ఏపీఎండీసీ సంస్థలో రాయితీ వర్తించదని అధికారులు తెలిపి నాలుగు నెలలుగా రిటైర్డ్ అయిన ఆ సర్వే ఉద్యోగిని విధుల్లో కొనసాగిస్తూ ఉన్నారు. అయితే ఏపీఎండీసీ గనులలో ఉత్పత్తి పనులు మంగంపేట ల్యాండ్ ఆక్యుడేషన్ భూమి పరిహారం తదితర

సిస్టం కరాబ్ చేసి విలువైన సమాచారం పెన్‌డ్రైవ్‌లోకి లోడింగ్

త్రివేణి కంపెనీ బిల్లులు సర్వేలకు సంబంధించి మాయం

విలువైన డెటా డిలీట్

నివ్వెరపోయిన అధికారులు

కొలతలలో ఈయనకు తెలిసినట్లు ఎవరికీ తెలియదు. మంగంపేట సంస్థ భూ సమస్యలు ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఈ సమస్యలన్నీ ఆయనకు కంట్లో పాఠంగా వేళ్లపైన లెక్కించి భూములు సర్వే నంబర్లు చెప్పే సామర్థ్యం ఉంది. అయితే సంస్థ అధికారులకు ఈ సర్వే అధికారుల మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ ఏపీఎండీసీ భూ సమస్యలు కొలతలు త్రివేణి ఉత్పత్తి పనులు ఏ గ్రేడ్ సమాచారం విలువైన డేటా మొత్తం కంప్యూటర్‌లో డిలీట్ చేసి ఆ విలువైన సమాచారాన్ని తన సొంత పెన్ డ్రైవ్‌కు డౌన్‌లోడ్ చేసుకొని విలువైన పత్రాలను చిపిపేసి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని సీపీవో మరి కొంత మంది అధికారులు బయటకు పోకుండా గోప్యంగా ఉంచి తెలిసి తెలియనట్లు నీళ్లు నములుతున్నారనే అభియోగాలు ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా కంప్యూటర్ లోని విలువైన లోగుట్టు ఏమిటి తిరుమలేశా అంటూ పలువురు నాయకులు, కార్మికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏది ఏమైనా గుడ్డిగా అధికారులు నమ్మి మోసపోకూడదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీపీవోని వివరణ కోరగా తన కూతురు 10వ తరగతి సర్టిఫికెట్లు కనిపించ లేదని శనివారం ఏపీ ఎంబీసీ కార్యాలయం తన అతిథి గృహంలో పేపర్లు వెతుకు తున్నారని అన్ని చోట్ల సీసీ కెమెరాలు బిగించిన తన విధులు నిర్వహించే గదిలో సర్వేయర్ గదిలో సీసీ కెమెరాలు వద్దని నిరాకరించారని విశ్వసనీయంగా తెలిసిం దన్నారు. ఏది ఏమైనా కొంత మంది అదికారులు బదిలీ చేశామని పూర్తి వివరాలు తెలుసుకొని రిటైర్డ్ సర్వేయర్ బెనర్జీపై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని సీపీవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు డిఐఈపిసి సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సభాభవన్‌లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరచాలన్నారు. పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని.. ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఆ దిశగా.. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడడంతో పాటు.. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2020-23 ప్రకారం వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 4 యూనిట్లకు, జెనరల్ కేటగిరీకి సంబంధించి 1 యూనిట్ కు.. మొత్తం 5 యూనిట్లకు గాను.. రూ.33.72 లక్షల రాయితీ మొత్తం విడుదలకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఐ పివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్, లేబర్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్టు

- వివాహేతర సంబంధంతోనే హత్య

- హత్యకు ఉపయోగించిన రోకలిబండ స్వాధీనం

- విలేకరుల సమావేశంలో చిన్నచౌకు సిఐ

కడప క్రైం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఎన్‌జీవో కాలనీలో ఈనెల 22వ తేదీ హత్యకు గురైన టి.లక్ష్మీ హత్య కేసులో ఎట్టకేలకు ముద్దాయిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి తెలిపారు. ఆమెతో వివాహేతర సంబంధం కొనసాగించిన జమ్మలమడుగు టౌన్‌కు చెందిన ఆవుల రామాంజనేయులు ఈ హత్య చేసినట్లు తమ విచారణలో వెల్లడైందని సీఐ తెలిపారు. స్థానిక చిన్నచౌకు పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 22వ తేదీ ఎన్‌జీవో కాలనీలోని వెంకటేశ్వర స్వామి గుడి ఎందురు సందులో లక్ష్మీ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యకు పాల్పడింది రామాంజనేయులనే సీఐ తెలిపారు. రామాంజనేయులు అనంతపురం జిల్లా సంజీవపురం గ్రామానికి చెందిన వాడు. అయితే కొద్ది రోజులుగా జమ్మలమడుగు టౌన్ కన్నెలూరులో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత 5 సంవత్సరాలుగా ఇతనికి ఎన్‌జీవో కాలనీలో ఉన్న తాటిచెర్ల లక్ష్మీతో పరిచయమై ఆమెతో వివాహేతర సంబంధం కొనసాగించేవాడన్నారు. లక్ష్మికి ఇది వరకే పెళ్లి అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే భర్త నుంచి దూరంగా ఉంటూ రామాంజనేయులతో పరిచయం అయిన తరువాత కోఆపరేటీవ్ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకొని రామాంజనేయులు జమ్మలమడుగు నుంచి తరచూ వస్తు ఉండేవాడు. ఈ విషయం రామాంజనేయులు భార్యకు తెలియడంతో లక్ష్మీ వల్ల తమకు ఇబ్బంది ఏర్పడుతుందని ఎలాగైనా ఆమెను వదిలించుకోవాలన్న ఉద్దేశంతో పథకం ప్రకారం ఈ హత్యకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈనెల 22వ తేదీ రాత్రి జమ్మలమడుగు నుంచి లక్ష్మీ వద్దకు వచ్చాడు. రాత్రి భోజనం చేసిన తరువాత నిద్రపోయే సమయంలో లక్ష్మీని రోకలిబండతో ముఖంపై మోది చంపినట్లు నిందితుడు అంగీకరించాడన్నారు. తమకు రాబడిన సమాచారం మేరకు కడప డీఎస్పీ షరీఫ్ ఆధ్వర్యంలో ఎస్సైలు తులసీ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రామసుబ్బారెడ్డి, కానిస్టేబుళ్లు పీవీ శ్రీనివాసులు, శివప్రసాద్, బాషా, సిబ్బందితో కలిసి అరెస్టు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రోకలిబండను స్వాధీనం చేసుకున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు

- మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

గాలివీడు, సెప్టెంబర్ 26(ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని, ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండల కేంద్రంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా గాంధీజీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్ సభలకు వస్తున్న జనాలను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోయారని ఎలాగైనా చంద్రబాబును జైలుకు పంపాలనే ఉద్దేశ్యంతో అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్నివర్గాల వారు అన్యాయానికి గురయ్యారని తద్వారా ప్రజా వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతున్నదని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ప్రజలందరికీ సమన్యాయం జరిగిందన్నారు. ఈ రోజు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మరియు ప్రపంచంలోని పలు దేశాల్లో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ వల్ల ఆయన అవలంభించిన విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువత అంతా వివిధ దేశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ సుఖంగా ఉన్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికవేత్తలు రాష్ట్రాన్ని విడిచి పారిపోతున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచులు మహ్మద్‌రియాజ్, చిన్నపరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భద్రప్పనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, క్లస్టర్ ఇంచార్జ్‌లు సత్యారెడ్డి, వెంకటశివారెడ్డి, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, వీరరాఘవులు, జక్రియబాషా, ఉదయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా టిడిపి అర్ధనగ్న ప్రదర్శన

13వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మేముసైతం చేపడుతున్న రిలేనిరాహారదీక్షలు మంగళవారం 13వ రోజు కొనసాగింది. తెలుగుయువత ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించి నిరసనలు చేపట్టారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును విడుదల చేసేంత వరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామన్నారు. బావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపేందుకు కష్టపడిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడే అన్నారు. అలాంటి వ్యక్తిని ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. రాజకీయ క్షకలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ నాయకులు ఆర్‌జె.వెంకటేష్, యువ నాయకులు యశ్వీరాజ్, చాణిక్యతేజ్, మున్సి పల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ, మేకల రెడ్డిశేఖర్, ఎస్ఎం.రఫి, గుత్తికొండ త్యాగరాజు, మోడెం సిద్దప్ప పాల్గొన్నారు.

ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 14 రోజులుగా నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం గ్రామస్తులు కన్నయ్య, శేఖర్, త్యాగరాజు, ఇమ్మానుయేల్, రాజేష్, పెద్ద పుల్లయ్య, కుమార్, వెంకటయ్య, పల్లె ఓబులేసు, తురిచిన్న ఓబులేసు, చంద్రయ్య, కొత్త పల్లి చెన్నప్ప, గద్దె మౌలాలి, కొత్తపల్లి ఓబులేసు, గంటశీను, కొత్తపల్లి లింగం దీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డా.జి. వి ప్రవీణ్‌కుమార్ రెడ్డి రాజాపాలెం మండల కన్వీనర్ ధని విశ్వ నాథరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసుల యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి దస్తగిరయ్య, అర్కట వేముల ఎల్వీ రమణారెడ్డి, సత్యం రెడ్డి, 28 వార్డ్ లక్ష్మీదేవి, శ్రీదేవి, లక్ష్మీనారాయణమ్మ, 40 పల్లా లక్ష్మీ దేవి, పాణ్యం సుబ్బరాయుడు,14 వార్డ్ మస్తాన్ గోలే, మధుబాబు, సుబ్బ రాయుడు, నిజాం, రిటైర్డ్ డి.ఇ శివారెడ్డి, గౌస్‌మొహిద్దిన్, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

నకిలీ ఎన్‌వోసీ పత్రాల కేసులో

రియల్టరు, ముగ్గురు రెవెన్యూ అధికారుల అరెస్టు

- అర్బన్ సీఐ రాజు

పులివెందుల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

నకిలీ ఎన్‌వోసీ ఫోర్జరీ సంతకాల కేసులో రియల్టర్ శ్రీపతి శ్రీనివాసులు, వీఆర్వో గూడూరు కళానందరెడ్డి, సర్వేయర్లు అంకిరెడ్డి సందీప్‌రెడ్డి, చీపాటి వాసుదేవరెడ్డిలను అరెస్టు చేసినట్లు పులివెందుల అర్బన్ సీఐ రాజు తెలిపారు. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సులభ పద్ధతిలో డబ్బులు అధికంగా సంపాదించాలన్న దురుద్దేశంతోనే పులివెందుల టౌన్‌లోని డీకేటీ, చుక్కల భూములను ఎంచుకుని సంబంధిత యజమానుల దగ్గరకు వెళ్లి జిల్లా కలెక్టరు ద్వారా ఎన్‌వోసీ తెప్పిస్తాము తద్వారా భూములు రిజిష్టరు చేసుకుంటే మార్కెట్‌లో ఎక్కువ ధలకు అమ్ముకోవచ్చని చెప్పి 99/3, 99/1, 220/2, 2/2ఎ, 135/3, 45/2,135/2, 50/2, 98/1ఎ, 48/2 సర్వే నంబర్లలోని 30 ఎకరాల భూములకు ఆ భూముల యజమానులతో లక్షల రూపాయలు వసూలు చేసి వారికి ఉన్న కంప్యూటరు పరిజ్ఞానంతో నకిలీ ఎన్‌వోసీ పత్రాలను సృష్టించి ఆ ఎన్‌వోసీలను నిజమైన పత్రాలుగా నమ్మించి రిజిష్టర్ చేయించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారని సీఐ రాజు తెలిపారు. ఈనెల 24న ఊటుకూరు విద్యానందరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసి ముద్దాయిలు శ్రీపతి శ్రీనివాసులును తన ఇంటి వద్ద ఈరోజు అదుపులోకి తీసుకున్నామని, కోర్టు సర్కిల్ వద్ద సాయంత్రం కళానందరెడ్డి, సందీప్‌రెడ్డి, వాసుదేవరెడ్డిలను ఎస్సై సత్యనారాయణ అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపైన క్రైమ్ నంబరు 430/2023 అండర్ సెక్షన్ 420, 468, 471, 467 ఆర్/డబ్ల్యూ, 34ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీరిని బుధవారం వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉండకూడదు : కలెక్టర్

రాయచోటి సెప్టెంబర్ 26,ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పాటించి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆర్డీవోలు, తాహసిల్దార్ లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఓటర్ల జాబితా సవరణపై జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆర్డీవోలు తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా రూప కల్పనకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతి ముఖ్యమైనదని 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌లతో సంప్రదించి ఓటర్ గా నమోదు చేసుకోకుంటే అలాంటి వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గాల వారీగా జిల్లాలో అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలన్నారు. క్లెమ్స్ అండ్ అబ్జెక్షన్స్ దరఖాస్తులు ఎవరు తప్పు పట్టకుండా ఉండేటట్లు పరిష్కరించాలన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాజంపేట ఆర్డీవో రామకృష్ణ రెడ్డి, తహసిల్దార్ పాల్గొన్నారు.

సౌమ్యనాథ ఆలయంలో జిల్లా న్యాయమూర్తి

నందలూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

నందలూరులో గల ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌందర్యవల్లి సమేత సమేత సౌమ్యనాథస్వామి దేవస్థానాన్ని కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి సతీమణి శ్రీదేవి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆమె రాక సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి వివరించి ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ అడ్వకేట్‌లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషణతో రైతులు ఆర్థికంగా బలోపేతం : జెసి

కడప సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ప్రధాన ఉద్దేశ్యం అని జేసీ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సభా భవన్ లో.. జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎం.) పథకం యొక్క అవశ్యకతపై పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దార్లు, పెంపుడు జంతువులను పెంచేవారికి జిల్లాస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ గణేష్ కుమార్, ప్రభుత్వ ఉద్యాన శాఖ సలహాదారులు పి.శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు నాగ మల్లేశ్వరయ్య లు హాజరు కాగా, ప్రత్యేక అతిథులుగా ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల డీన్ వై. వైకుంఠ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సునీత, ఎపిజిబి ఆర్ఎం పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని.. పశుపక్షాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఉద్యాన శాఖ సలహాదారు పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పశు సంవర్ధక శాఖ ద్వారా.. గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో 2021-2022 నుండి 2025-26 సంవత్సరాల కాలపరిమితిలో ఔత్సాహిక రైతులను వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. జెడి డా. శారదమ్మ మాట్లాడుతూ.. ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీడీ రమణా రెడ్డి, ఎడి రవణా రెడ్డి, పశు వైద్యులు, గొర్రెల పెంపకం దార్లు, పశు రైతులు పాల్గొన్నారు.

ఫలించిన ఫలితం.. అగ్రహారానికి అదృష్టం

– రూ.45కోట్లకు గ్రీన్ సిగ్నల్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

ఎన్నో ఒడుదుడుకుల మధ్య ఎట్టకేలకు మంగళవారం విజయవాడలో సంస్థ యాజమాన్యంతో జరిగిన చర్చలతో అగ్రహారం గ్రామస్థుల కృషి ఫలించింది. మండల కన్వీనర్ సాయికిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి ఓరుగంటి నవీన్, మాజీ ఎంపీటీసీ పోకూరి సుబ్రమణ్యం కృషి ఫలితం దక్కింది. అగ్రహారం వాసుల పరిహారం కోసం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎండీ వెంకట రెడ్డితో గ్రామస్థులు సమక్షంలో సుధీర్ఘమైన చర్చలు జరిపారు. నేడు మంగంపేట సంస్థ అత్యంత లాభాపేక్ష, ఆదాయాల బాటలో నడుస్తోందంటే అది ఒక అగ్రహారం గ్రామస్థుల ఓర్పు, సహనమే అన్నారు. ఇలాంటి గ్రామస్థులకు సంస్థ నుంచి ఎంత చేసినా తక్కువే అన్నారు. దీంతో ఎండీ స్పందించి రూ.25కోట్లు ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. అయితే దీనికి అగ్రహారం వాసులు మరో రూ.15కోట్లు పెంచి పరిహారం ఇవ్వాలని కోరారు. ఎంపీనీ కలిసి ఆయనతో చెప్పించడంతో గ్రామస్థులు సాయికిశోర్‌రెడ్డి ద్వారా ఎంపీ మిథున్‌రెడ్డిని కలిశారు. తక్షనమే స్పందించి రూ.15కోట్లు పెంచి వారికి పరిహారం ఇచ్చి గ్రామాన్ని తరలించి అన్ని వసతులు కల్పించాలని ఎండీకి తెలిపారు. దీంతో ఎండీ రూ.45కోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో మంగంపేట ఉప సర్పంచ్ కౌలూరు మధుసూదన్‌రెడ్డి, ఓరుగంటి అనీల్, కరీముల్లా, నరసింహులు హరి పాల్గొన్నారు.

పేదల సంక్షేమే జగన్ ప్రభుత్వ ధ్యేయం

– వైఎస్ మనోహర్‌రెడ్డి

వేంపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గుంతబజారు, సచివాలయ పరిధిలోని శివాలయం, మిట్ట మల్లేశ్వర స్వామి హైస్కూల్ ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సచివాలయాల ప్రాంతాల్లోని వీధుల ల్లోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హఫీజ్, ఓటూరు సూల్, కౌన్సిలర్లు పుష్పవతి, కోడిరమణ, పార్నపల్లె కిషోర్, ఖాదర్ బాష, సిద్దయ్య, రవి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, సచివాలయ కన్వీనరు చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థాన ఛైర్మన్ నాగేంద్ర ప్రసాద్, యర్రగుడిపల్లె క్రిష్ణమూర్తి, కోళ్ల భాస్కర్, సోఫాల వీరా పాల్గొన్నారు.

సాగు రైతులకు వరప్రదాయిని వెలిగల్లు ప్రాజెక్టు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు మండలాలతో పాటు రాయచోటి పట్టణానికి తాగునీరు అందిస్తూ రైతుల పాలిట వెలిగల్లు ప్రాజెక్టు దివంగత మహానేత డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పుణ్యమా అని ప్రజలకు వరప్రదాయనిగా నిలుస్తోందని వెలిగల్లు ప్రాజెక్టుకు నిధులు మంజూరుకు రూపకర్త ప్రాజెక్టు నిర్మాణ ప్రదాన అయిన లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దిన్నెపాడు గ్రామంలో స్థానిక నాయకులు, రైతులతో కలిసి పండిళ్ల పల్లె, కుర్నూతల, మద్దిరేవుల నుంచి దిగువ ప్రాంతమైన రామరాజు వంకకు వెలిగల్లు నీరు చేరి చెక్‌డ్యాంలు నిండుకుండలను తలపిస్తుండడంతో గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఆనందాన్ని రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టు తగినన్ని నిధులు మంజూరు చేయడంతో ప్రాజెక్టు పూర్తి కావడం వెనువెంటనే ఎక్కడికక్కడ కాలువలను పూర్తి చేయడంతో ప్రస్తుతం జగనన్న సీఎం కాగానే దేవుడు పుష్కలంగా వర్షాలు కురిపించడంతో ప్రాజెక్టు నిండుకుండగా తొనికిసలాడుతూ రాయచోటి పట్టణానికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చొరవతో తాగునీటికి ఇబ్బంది లేకుండా వెలిగల్లు నీరు చేరుతోందన్నారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, రామాపురం మండలంలోని కొన్ని గ్రామాలకు ప్రతి చెరువుకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి నేడు రైతులకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. మరో రెండు నెలల పాటు కాలువల ద్వారా వెలిగల్లు నీరు మిగిలిన గ్రామాల్లోని చెరువులకు కూడా చేరుతుందని ఆయన అన్నారు. రైతులు నీటిని వృథా చేయకుండా తగినంత మేరా వాడుకొని పంట పొలాలు సాగు చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, గజేంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గతంలో పోటీ చేసిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

కడప జిల్లాలోని బద్వేలు నియోజకవర్గంలో గతంలో పోటీ చేసిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య మాదిగ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు ఎస్సీ నియోజకవర్గం అయినప్పటి నఉంచి ఇప్పటి వరకు తెదేపాకు సహకరించక ఇతర పార్టీలకు మద్దతు పలికి ఓడించుటకు ప్రయత్నాలు చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పోటటీ చేసిన అభ్యర్థి ఉద్యోగం పోయి ఉన్న ఆస్తులు అమ్ముకొని చివరకు పిల్లలకు అన్నం పెట్టలేని స్థితిలోకి దిగజారుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని బద్వేలు నియోజకవర్గం మాదిగలు మాదిగ మేధావులు ఆలోచించాలని కోరారు. ఇప్పటికైనా ఏ పార్టీ అయినా దళితులు పోటీ చేసిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుండ్లూరి విజయరాణి, ఎంఎస్‌పీ కడప కన్వీనర్ మాతయ్య బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాదిగ, ఎంఎస్‌పీ నాయకులు పేర్నపాటి ఓబన్న మాదిగ, వెంకట సుబ్బయ్య మాదిగ పాల్గొన్నారు.

ఐలమ్మ 128వ జయంతి ఉత్సవం

బద్వేల్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

బద్వేలు పట్టణం నందుగల బి.సి చైతన్య సమితి కార్యాలయంలో వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 128 వ జయంతి కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ తెలంగాణాలోని నల్గొండ జిల్లా పాలకుర్తి లో సామాన్యమైన రజక కుటుంబంలోపుట్టిన ఐలమ్మ ఆనాడు పాలకుర్తిలో జరిగిన ఆంధ్ర మహాసభకు హాజరైన ఐలమ్మ ఆనాటి పేదలను పన్నుల పేరుతో పీడిస్తూ వెట్టిచాకిరీలు చేయించుకుంటూ గ్రామా లపై అధికారం చలాయిస్తూ పేద ప్రజల పంటను దోచుకుంటున్న పెత్తం దార్లు, దొరల , దేశముఖ్,దేశ్ పాండేల , భూస్వాముల పైన తిరుగుబాటు చేసి సామాన్య పేదలతో ఆయుధాలు పట్టించి పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని అన్నారు. బి.సి చైతన్య సమితి రాష్ట్ర అధ్య క్షులు బి.సి రమణ మాట్లాడుతూ భావితరాలకు ఆమె ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్ ,షేక్ అన్వర్ బాష, ముస్లిం మైనారిటీ నాయకులు కె.బి రసూల్, షేక్ ఖాజాగౌస్, ఎ.నాగూర్ బాష, రజక సంఘం బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు గోవిం దాయపల్లె కృష్ణయ్య, బద్వేలు పట్టణ రజక సంఘం అధ్యక్షులు గొడ్లవీటి వెంకట సుబ్బయ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌సిసికి 40మంది ఎంపిక

బద్వేల్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నేడు స్థానిక శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీ.జి కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి 2023-24.. ఆర్మీ విభాగంలో బాలురకు ఎన్.సి.సి ఎన్ రోల్ మెంట్ జరిగినది. కడప ఎన్.సి.సి 30(%ూ%) బెటాలియన్ నుండి విచ్చేసిన ఆర్మీ అధికారులు సుబేదార్ రామ్ స్వరూప్ బిష్ణోయి, హవల్దార్ సమై సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎత్తు, బరువు, కొలతల ప్రామాణికంగా, రన్నింగ్ పరీక్షల ద్వారా 40 మందిని బాలురును ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి , మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ చిన్ని సత్యనారాయణ, ఆర్మీ30 అధికారులు సుబేదార్ రామ్ స్వరూప్ బీష్ణోయి, హవల్దార్ సమై సింగ్ యాదవ్, కళాశాల లెఫ్టినెంట్ టి. బాల ఓబులేసు, వ్యాయామ ఉపాధ్యాయులు బి.నాగేంద్ర కేడెట్స్ పాల్గొన్నారు.

మైదుకూరు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్‌పి

మైదుకూరు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

జిల్లాలోని పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా మంగళవారం మైదుకూరు డియస్పి పరిధిలోని ఖాజీపేట, మైదుకూరు, బద్వేల్ పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ సిధార్థ కౌశిల్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీసుల కవాతు, సిబ్బంది యూనిఫాం, సామాగ్రి కిట్టును తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను,కేసుల నమోదు వివరాలు, భౌతిక స్థితిగతులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటు లో ఉంటూ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయాలని, అపరిచితుల సమాచార సేకరణ పట్ల అప్రమత్తంగా ఉండాలని చూచించారు. ఆయన వెంట డీఎస్పీ వంశీదర్ గౌడ్, రూరల్స్సి.ఐ శ్రీనాథ్ రెడ్డి, అర్బన్ సి.ఐ చలపతి, ఖాజీపేట ఎస్.ఐ రాజ రాజేశ్వర్ రెడ్డి, మైదుకూరు ఎస్.ఐ ఘన మధులేటి, రమణ,ఏ ఎస్ ఐ సుబ్బారావు సిబ్బంది ఉన్నారు.

5080 క్వింటాళ్ళు సబ్సిడి శెనగలు మంజూరు

రాజుపాళెం, సెప్టెంబర్26, ప్రభాతవార్త

రబీసీజన్‌లో సాగు చేయు శెనగపంటకు ప్రభుత్వం సబ్సిడి విత్తనం శెనగలు మండలానికి 5080 క్వింటాళ్ళు మంజూరు అయినట్లు వ్యవసాయశాఖ అధికారి శివరామక్రిష్ణారెడ్డి తెలిపారు.విత్తనం శెనగలు జెజి 11 రకం మార్కెట్ ధర క్వింటాకు రూ.8100 కాగా 40 శాతం సబ్సిడి రూ.3240లు పోను మిగిలిన రూ.4860లు రైతు చెల్లించాలని తెలిపారు. ఒక్కో ఎకరానికి 40 కేజిల చోప్పున 5 ఎకరాల వరకు గరిష్టంగా 200 కేజిలు ఒక రైతుకు ఇస్తామన్నారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి తెలిపారు.విత్తనం శెనగలు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో అక్టోబరు 1వ తేది నుండి అందిచనున్నట్లు ఆయన తెలిపారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 26ప్రభాతవార్త:

దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని సామాజిక న్యాయం కోసం ఈనెల 29న విజయవాడలో కు వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిలా్ల కమిటీ సభ్యులు వెంకట పోలయ్య, మండల తిరువీధి సుబ్బారావులుతెలిపారు. దళిత హక్కుల సామాజిక న్యాయం కోసం విజయవాడలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నరసాపురం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు టి. బాలుడు, సీతారామయ్య, ఎడమ కంటి రమణయ్య, వెంకట నరసయ్య, గుండెరాజు, తెలలక్ష్మయ్య, వెంకటేష్, కృష్ణయ్య, చెంచయ్య

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 26ప్రభాతవార్త:

ఎస్ఐ మలికార్జున తన సిబ్బంతితో మంగళవారం సాయంత్రం సీతారామపురం క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో టేకూరుపేట గ్రామంనకు చెందిన వీరమాత ఆది నారాయణరెడ్డి తండ్రి చెన్నయ్య అను అతని వద్ద నుండి 30 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

రైతుల శ్రేయస్సు కోసం ఏకలవ్య ఫౌండేషన్

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం మండలంలో మంగ్లవారం సోమిరెడ్డిపల్లె గ్రామంలో రైతులకు మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ ముఖ్య ఉద్దేశం రైతులకు అతి తక్కువ ధరలకు ఆముదం పిండి బస్తాలు ,పెట్రోల్ పంపులు, పట్టలు, మినుములు, చీని చెట్లు, కోళ్లు, అతి తక్కువ ధరకే ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఏకలవ్య ఫౌండేషన్ చిన్న రైతు వ్యాపార సహకార సంస్థ సహకారంతో పదిమంది డైరెక్టర్లతో బ్రహ్మంగారిమఠంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 10000 పైగా రైతుల ఉత్పత్తి ధర సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ విద్యారాణి,మృత్తిక విభాగ శాస్త్రవేత్త హర్షిత,గృహ విజ్ఞాన శాస్త్రవేత్త బి స్ కాంతి,మరియు అధ్యక్షులు ఊటుకూరు పెద్ద సిద్ధారెడ్డి , కోశాధికారి బసిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

సీఎం సురేష్‌నాయుడు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు నడుస్తున్నాయని టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు పేర్కొ న్నారు. ఆరోపణలే తప్ప ఆధారాలు లేని కేసులు పెట్టి ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్ని రోజులు రాక్షసానందం పొందుతారని ఎప్పటికైనా ధర్మం, న్యాయమే విజయం సాధిస్తాయని, నీతి, నిజాయతీ ప్రాణంగా బతికిన మనిషి ఎప్పటికైనా కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారని, మరీ అన్ని కేసులు ఉన్న అవినీతి పరుడి పరిస్థితి ఏంటో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించు కోవా లన్నారు. రిలే నిరాహార దీక్ష 12వ రోజు - టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సురేష్ నాయుడు నేతృ త్వంలో జరుగుతున్న దీక్షలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టౌన్ ప్రెసిడెంట్ ఇని సుధాకర్ రెడ్డి,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, నంగనూరు పల్లె సుబ్బారాయుడు, రామ్మోహన్ నాయుడు, వెంకట నరసయ్య, గండికుంట సంజీవరాయుడు, మునిమోహన్ నాయుడు, మోపురి చిన్నవెంకటయ్య, భానుమతి, రామారెడ్డి, బాబు, రామలింగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

మాజీ ఎమ్మెల్యే సంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్ నందు మంగళవారం 14వరోజు నిరాహారదీక్ష మాజీ ఎమ్మెల్యే సంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి రోజులు దెగ్గరపడ్డాయన్నారు. నేటి నిరాహారదీక్షలోమాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, వెలువలి మాజీ సర్పంచ్ జయ వీర ప్రతాపరెడ్డి, హుస్సేన్ రాజుపాలెం మండల నాయకులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎర్రన్న, అమీర్, సోముల వారిపల్లె మాజీ సర్పంచ్ బత్తల సాంబశివుడు, మాజీ ఎంపిపి గురివిరెడ్డి, నాయకులు పల్లేటి రాముడు, బద్వేలి రవీంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి నగర్ రామచంద్రారెడ్డి , మార్తల రఘునాథరెడ్డి, నక్కలదిన్నె దానియేలు, కట్టమీది మోహన్ రెడ్డి , మైనార్టీ నాయకులు గఫార్, బేపారి గౌస్, గోపవరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

కడప నగరం కేంద్ర కారాగారం సమీపంలోని వికలాంగుల కాలనీలో వినాయక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మలి కొండయ్య, నిత్యానంద్ దేవుడు లడ్డు పాటలో రూ.60వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డు తమకే వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఆ వినాయకుని దీవెనలు తమకున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అన్నదానం, వినాయకుని విగ్రహం ఊరేగింపు, నిమజ్జనం ఘనంగా జరిగాయి.

డేబీసీడబ్ల్యూఓను తొలగించి చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

జిల్లాలోని వెనకబడిన తరగ తుల సంక్షేమశాఖ (బీసీ వెల్ఫేర్) ఆధ్వర్యంలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన డీబీసీ డబ్ల్యూఓ బ్రహ్మయ్యను తన పదవి నుంచి తొలగించాలని ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 47 పాఠశాలలు, కళాశాలల హాస్టళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ హాస్టళ్లలో 6వేల మంది విద్యార్థినీ విద్యార్థులు తమ చదువులను కొనసాగిస్తున్నారు. ప్రతి హాస్టళ్లలో మరుగుదొడ్డి, బాత్‌రూంలు, తాగునీరు, దోమల బెడద, కిటికీలకు డోర్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డీబీసీడబ్ల్యూ బ్రహ్మయ్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆయనను ఇన్‌ఛార్జి డీబీసీడబ్ల్యూఓగా తొలగించి చర్యలు తీసుకొని రెగ్యులర్ డీబీసీడబ్ల్యూఓను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివప్రసాద్, సొహెల్, రాఘవ, షాబాద్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ ప్రదేశాల్లో నిఘా పెంచండి

ఎస్‌పి సిద్ధార్థ కౌశల్

ఖాజీపేట సెప్టెంబర్ 26, ప్రభాతార్త

ర్యాగింగ్ ప్రదేశాల్లో నిఘా పెంచాలని జిల్లా ఎస్పీ సిద్దార్ద్ కౌశల్ అన్నారు. మంగళవారం నాడు ఖాజీపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ సిద్ధార్థ కౌశల్ మాట్లాడుతూ నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ర్యాగింగ్ ప్రదేశంలో నిఘా పెంచడంతోపాటు రాత్రి వేళలో గస్తీ నిర్వహించగలిగితే దొంగతనాలు జరగకుండా నివారించవచ్చన్నారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, 'దిశ' యాప్, మహిళలపై జరిగే నేరాలు , ఆన్‌లైన్, సైబర్ మోసాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించగలిగితే వాహనదారులకు ఇబ్బందులు ఉండమన్నారు. కార్యక్రమం లో మైదుకూరు డిఎస్పి వంశీధర్ గౌడ్, రూరల్ సిఐ శ్రీనాథ్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు వైవీయూ డిగ్రీ విద్యార్థులకు లాంగ్‌టర్మ్ ప్రాజెక్టు మౌక పరీక్ష

వైవీయూ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ఆరో సెమిస్టర్ లాంగ్ టర్మ్ ప్రాజెక్ట్ పూర్తి చేసి మౌఖిక పరీక్ష కు హాజరు కాలేకపోయిన విద్యార్థులు ఈనెల 27న కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే పరీక్షకు హాజరు కావాలని పరీక్షల నియం త్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళడానికి అవకాశం కోల్పోతున్న నేపథ్యంలో, వారికి మౌఖిక పరీక్షకు మరో అవకాశం ఇస్తూ అధికారుల నిర్ణయం తీసుకున్నారన్నారు. మౌఖిక పరీక్షకు నమోదు చేసుకున్న విద్యార్థులు ప్రాజెక్ట్ రిపోర్ట్, హాల్ టికెట్,కళాశాల గుర్తింపు కార్డు తప్పక వెంట తీసుకురావాలన్నారు.

వైవీయూలో విసి విస్తృత తనిఖీలు

ఆహార పదార్థాల పరిశీలన

వైవీయూ సెప్టెంబర

మద్యం సేవించి వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు

– ఎస్సై ఎస్.కె.రహీముల్లా

కలికిరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై ఎస్.కె.రహీముల్లా ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. మంగళవారం కలికిరిలో రోడ్డు భద్రతా నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కచ్చితంగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అదే విధంగా ఆటోలకు సంబంధించిన రికార్డులు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఆటోలు నడిపే సమయంలో యూనిఫాం ధరించాలన్నారు. ఆటోలో పరిమితి మేరకు ప్రయాణికులను తరలించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు. ఆటోలు నడిపే సమయంలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోపెట్టుకోకూడదని సూచించారు. ఎవరైనా రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కొండప్ప, హోంగార్డు నిజాముద్దీన్‌లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై ఏపీవో ఆగ్రహం

కలికిరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీలలో పనిచేస్తున్న కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో వారి పనితీరుపై ఏపీవో సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ రైతులు మామిడి, మునగ మొక్కలు నాటుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని వారికి ప్రభుత్వం నాటుకునేందుకు మొక్కలు మంజూరు చేసిందని ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులు మొక్కలు నాటుకునేలా చైతన్యపరచాలని ఏపీవో సూచించారు. పంచాయతీలలో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లపై అసహనం వ్యక్తం చేశారు. గుండ్లూరు ఫీల్డ్ అసిస్టెంట్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం ప్రభుత్వ ఆదేశాలు సక్రమంగా పాటించకపోవడంపై ఏపీవో మండిపడ్డారు. విధుల పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. పంచాయతీలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ముమ్మరం

కలికిరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేని వైద్యసిబ్బంది వాలంటీర్లు ముమ్మరంగా చేస్తున్నారు. మంగళవారం గజ్జలవాండ్లపల్లెలో ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త ఖాదర్‌బీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బులతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. అదే విదంగా గాజులబండ కురవపల్లెలో ఎంఎల్‌హెచ్‌పీ షాహీదా, ఆశాకార్యకర్త మంజుల, వాలంటీర్ దుర్గాప్రసాద్ జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు జాకీర్, వవైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అండర్-14 బాస్కెట్‌బాల్ బాలబాలికల జట్లు ఎంపిక

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మదనపల్లె బిటీ కళాశాల మైదానంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్-14 బాస్కెట్‌బాల్ బాల బాలికల జట్లు ఎంపిక చేసినట్లు అన్నమయ్య జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వసంత తెలిపారు. ఈ ఎంపికలు సిటిఎం, మదనపల్లె బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివైఈఓ క్రిష్ణప్ప మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్నారని భవిష్యత్తులో క్రీడలతో ఎంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి అండర్-14 బాస్కెట్‌బాల్ టోర్నమెంటును ఇక్కడే నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎంపికల్లో 20మంది బాలురు, 20మంది బాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు నాగరాజు, నరేష్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నరేంద్ర, సాయిశేఖర్‌రెడ్డి, సలీం, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కోచ్ నటరాజ, పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్, వెంకటేష్, మొయినుద్దీన్, భారతి, రాధిక, రమేష్, అన్సర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిని కలసిన మల్లెల

రామసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రామసముద్రం మండల పారిశ్రామిక వేత్త మల్లెల పౌండేషన్ చైర్మెన్ మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో ఉన్న ఎంపి మిథున్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఆప్యాయంగా ఏంటి పవన్ బాగున్నారా..ఎలా ఉన్నారు..అంటూ పలకరించి మండలంలోని పార్టీ పటిష్టతపై ముచ్చటించారు.

ఖరీఫ్ రైతులు ఉలవలు సద్వినియోగం చేసుకోండి

– ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని రైతులు ఖరీఫ్ పంట సాగుకు ఉలవ పంట వేసుకొని ఉపశమనం పొందాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం తంబళ్లపల్లె రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి రమణకుమార్ సూచనతో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తంబళ్లపల్లె సర్పంచ్ నీలూ మైనుద్దీన్, మండల ఉపాధ్యక్షుడు కరీం మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో వేరుశనగ పంట సకాలంలో వేయలేని రైతులు సబ్సిడీ ఉలవలతో పంటు సాగు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ ఉలవలు మొదటలి విడతగా ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 12 టన్నులు చొప్పున వచ్చాయని అవసరమైతే ఇంకా తెప్పించడం జరుగుతుందన్నారు. ఈ ఉలవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మల్లీశ్వరి, సురేష్, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

డిఎల్‌డిఓ లక్ష్మీపతి

మదనపల్లె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

సచివాలయ ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని డిఎల్‌డిఓ లక్ష్మీపతి తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని వెంకప్పకోట సచివాలయంతో పాటు రూరల్ మండలంలోని పలు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయానికి విధులకు హాజరై ప్రజాసంక్షేమ పథకాల వేగవంతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే చేసి వైద్యక్యాంపులను విజయవంతం చేయాలన్నారు. సమస్యలపై సచివాలయంకు వచ్చే ప్రజలను తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు.

మదనపల్లె మున్సిపల్ కొత్త డిఈగా శ్రావణి

మదనపల్లె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మదనపల్లె మున్సిపాలిటికి కొత్త డిఈగా పి.శ్రావణి నియామకం అయ్యారు. ఈమె తిరుపతి పబ్లిక్‌హెల్త్ సెక్షన్ నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. నాలుగు రోజుల క్రితం ఈమె డిఈగా బాధ్యతలు చేపట్టారు. గతంలో మున్సిపాలిటిలో ఇన్‌చార్జ్ డిఈగా శిరీష వ్యవహరించేవారు. ఈ సందర్భంగా నూతన డిఈ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంగానికి చర్యలు తీసుకొంటానన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంటర్వ్యూలు

మదనపల్లె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

పట్టణంలోని సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం మదనపల్లె డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఫోస్టులకు ధరఖాస్తు చేసుకొన్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. శిశుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. మదనపల్లె, తంబళ్ళపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం నియోజకవర్గాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంటర్వ్యూలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత, సబ్‌కలెక్టర్‌కార్యాలయ అధికారి గురుప్రసాద్, డాక్టర్ అనుపమ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కర్నాటకాలో 2న కురబ వార్షికోత్సవం

మదనపల్లె, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

కర్నాటక రాష్ట్రంలోని బెల్గామ్ నందు అక్టోబర్ 2, 3వ తేదీల్లో కురబ 9వ వార్షికోత్సవ మహాసభ కర్నాటక కురబసంఘంచే నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత 8వ వార్షికోత్సవం కురబలకోట మండలం కెఎన్‌ఆర్ పంక్షన్‌హాలు నందు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేశంలోని పది రాష్ట్రాల ప్రతినిదులు హాజరై ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే తరహాలోనే బెల్గామ్ నందు కూడా వార్షిక మహాసభ జరుగుతుందన్నారు. కనకదాస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ వార్సికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కురబలు అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కప్పల రాజన్న, గుడే శ్రీనివాసులు, కదిరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనండి

రెడ్డి కమిటీ నాయకులు పిలుపు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

రెడ్డికమ్యూనిటి నిర్వహించే సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంటు నాయకులు కోరారు. మంగళవారం ఆసంఘ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీలో ఉన్న పేదవారిని ఆదుకోవడం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే పలువురిని కలవడం జరుగుతుందన్నారు.తాము చేసే సేవా కార్యక్రమాలకు చేయూత నివ్వాలని చల్లపల్లె నరసింహారెడ్డికి విన్నవించారు. దీనికి సంపూర్ణ మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మధుకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, హేమంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పద్మప్రియరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ఉద్యోగులు ఎంతో బాధ్యతతో పనిచేయాలి



వాల్మీకిపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంతో బాధ్యతతో పనిచేయాలని డీఎల్‌పీఓ లక్ష్మీపతి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు అందే విషయంలో ఆలస్యం పనికిరాదని, సకాలంలో ప్రజలు ప్రభుత్వ సేవలు అందేవిధంగా ఉద్యోగులు జాగ్రత్త పడాలని సూచించారు. తదుపరి సచివాలయం 3ను ఆకస్మికంగా తనిఖీచేసి అక్కడి రికార్డులను పరిశీలించారు. గ్రామ ప్రజలు కూరపర్తిలో వెల్ఫేర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న ద్వారకనాథ నాయుడు అవినీతికి పాల్పడుతున్నాడని కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో అతనిని సస్పెండ్ చేయడంతో పాటు వేరొక ప్రాంతానికి బదిలీ అయ్యారన్నారు.ఉద్యోగులు ఎప్పుడూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, ఇలాంటి సంఘటనల జోలికి వెళ్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ద్వారకనాధనాయుడుపై ఇటీవల మళ్లీ ఫిర్యాదులు అందిన నేపత్యంలో డీఎల్‌పీఓ విచారణ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, సచివాలయ ఉద్యోగులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు మాసంలో వికసించే బ్రహ్మకమలం

వాల్మీకిపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

బ్రహ్మకమలం పుష్పాలు మే మాసంలో వికసిస్తుంటాయి. అయితే పట్టణంలోని బైపాస్ రోడ్డుకు చెందిన లక్ష్మీకాంతమ్మ ఇంటి పెరట్లో నాటిన బ్రహ్మకమలం మొక్కలు సెప్టెంబరు మాసంలో కూడా మూడు పుష్పాలు వికసించాయి. మంగళవారం వికసించిన ఈబ్రహ్మకమలం పుష్పాలను స్థానికులు సైతం ఆసక్తిగా తిలకించారు. దైవ పుష్పాలుగా భావించే ఈపుష్పాలకు లక్ష్మీకాంతమ్మ పూజలు నిర్వహించారు.

ఇంటర్ విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేయండి సారు!

వాల్మీకిపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1నుంచి 10వ తరగతి వరకు రూ.6200 కోట్లు నిధులు ఖర్చుచేసి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను దష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు అమలు చేయాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.ఇందుకు సంబంధించి విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ సభకు సమాధానం ఇస్తూ ఇప్పటికే ఈవిషయమై సీఎం జగన్ మోహన్‌రెడ్డి దష్టికి తీసుకుపోయామని త్వరలోనే పరిశీలిస్తామని సీఎం చెప్పారని సమాధానం ఇచ్చారు. అంతకు మునుపు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో నిర్మిస్తున్న సచివాలయాల నిర్మాణాలపై ప్రతిపక్ష పార్టీ నాయకులు హైకోర్టుకు వెళ్లి స్టేలు తేవడంతో ఎక్కడికక్కడ సచివాలయ నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. ఇక ఎన్నికలకు ఆరు నెలలు సమయం ఉందని ఇప్పటికే నాలుగేళ్లకు పైగా సమయం గడిచిపోయినందున ప్రభుత్వం ప్రభుత్వ న్యాయవాధులుతో మాట్లాడి నిర్మాణాలపై స్టేలు ఎత్తివేసేలా సచివాలయాల నిర్మాణాలు మళ్లీ ప్రారంభమై గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో ప్రభుత్వ సేవలు అందుతాయన్నారు. ఇందుకు సంబంధిత మంత్రి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో సచివాలయాలలో పనిచేస్తున్న భార్యా భర్తలు వారి ఉద్యోగాలకు సంబంధించి వేరు వేరు ప్రాంతాల్లో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగ దంపతులను ఒకే ప్రాంతం లేక సమీప ప్రాంతాల్లో వారు కలిసి నివాసం ఉండేవిధంగా ప్రభుత్వం సానుకూలంగా మార్గదర్శకాలు ఇవ్వాలని అభ్యర్థించారు.

భవ్యశ్రీ మృతికి కారుకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

వీసీకే పార్టీ రాష్ట్ర నేత పాలకుంట శ్రీనివాసులు

పీలేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం కావూరువారిపల్లె పంచాయతీలో నివాసం ఉంటున్న వడ్డెర కులానికి చెందిన ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ మృతికి కారుకులైన నలుగురు నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం పీలేరు పట్టణంలో వీసీకే పార్టీ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ ఆదివారం సాయంత్రం భవ్యశ్రీ కనపడటం లేదని వారి తల్లిదండ్రులు పెనుమూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు సరిగ్గా స్పందించకుండా నిర్లక్ష్య సమాధానాలతో వ్యవహరించడం వల్లే భవ్యశ్రీ హత్యకు గురైందని వీరు ఆవేదన వ్యక్తపరిచారు. భవ్యశ్రీ మతదేహం వినాయక నిమజ్జనం రోజున ఒక బావిలో కనపడటంతో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని తూతూ మంత్రంగా విచారణ చేయడం చూస్తుంటే నిందితుల నుంచి పోలీసులకు పెద్ద మొత్తంలో సొమ్ము అందిందని అనుమానం కలుగుతుందని వీరు అన్నారు. అదే కనుక ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాల అమ్మాయికి ఇలా జరిగితే మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆగమేఘాల మీద బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి చర్యలు తీసుకునేవారని ఇక్కడ హత్య చేయబడిన అమ్మాయి వెనుకబడిన కులానికి చెందిన అమ్మాయి అయినందువల్లే మహిళా కమిషన్ ఛైర్మన్ ఇంతవరకు ఈసంఘటనపై స్పందించకపోవడం చాలా బాధకర విషయం అని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. భవ్యశ్రీ కేసులో స్థానిక ఎస్సై స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించుకున్న ఉండుంటే ఈరోజు భవ్యశ్రీ హత్య జరిగి ఉండేది కాదని కావున ఎస్సైని తక్షణమే విధుల నుంచి తొలగించి ఈకేసు ఇన్వెస్టిగేషన్, మరొక పోలీసు అధికారికి అప్పచెప్పాలని వీరు డిమాండు చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను కఠినంగా శిక్షించి భవ్యశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వీరు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ముల్లంగి కష్ణయ్య, వెంకటరెడ్డి, వంగిమల్ల గురునాథ, పాలకుంటచౌడప్ప, హరినాథ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కేవి.పల్లె, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. ఆదివారం తిరుపతి జిల్లా బీఎన్.కండ్రిగలో జరిగిన క్రీడాపోటీల్లో ఇతను పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యాడు. లోకేష్‌రెడ్డిని మంగళవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాజి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపీడీఓ కార్యాలయంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం

కేవి.పల్లె, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

స్థానిక ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం కేవి.పల్లె ఎంపీడీఓ కార్యాలయం వద్ద మేర మట్టి మేర దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయం సిబ్బంది కలశంలో మట్టిని సేకరించి దేశనాయకుల చిత్ర పటాలతో మేర మట్టీ మేర దేశ్ నినాదాలతో ఊరేగింపుగా ఎంపీడీఓ కార్యాలయం వరకు తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది , వలంటీర్లు పాల్గొన్నారు.

నడింపల్లె రోడ్డుకు మహర్దశ

రామసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

మండలంలోని ఆర్‌నడింపల్లె పంచాయితీలో బల్లసముద్రం రోడ్డు నుంచి కొండవారికొత్తఇండ్లు వరకు 1.3కిలోమీటర్ల చెంబకూరురోడ్డు దిగువ బొయపల్లి సుమారు 800మీటర్లు నుంచి రాగిమానుగడ్డ రోడ్డు వరకు మండల జడ్పిటిసి రామచంద్రారెడ్డి, పంచాయితీ సర్పంచ్ ఆదినారాయణ, ఎంపిటిసి రెడ్డిశేఖర్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు చేశారు. రోడ్డు మంజూరుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండవ రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

పీలేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

మండల స్థాయిలో రెండు రోజులు పాఠశాల సముదాయ శిక్షణలో భాగంగా మంగళవారం మొదటిరోజు ప్రాథమికోన్నత పాఠశాల సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. అందులో భాగంగా స్థానిక అయ్యప్పరెడ్డి కాలనీ, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సంబంధించి శిక్షణ జరిగింది. ఈశిక్షణ కార్యక్రమానికి ఎంఈఓ లోకేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సముదాయం శిక్షణ కార్యక్రమం మండలంలోని ప్రాథమికోన్నత తరగతులకు బోధించు ఉపాధ్యాయులకు పట్టణంలోని అయ్యపరెడ్డి కాలనీ, జడ్పీబాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోటపల్లె జడ్పీహెచ్ఎస్(ఉన్నత) లలో మంగళవారం జీవశాస్త్రం, తెలుగు, గణితం సబ్జెక్టుల ఉపాధ్యాయులకు శిక్షణ జరుగుతున్నందున మిగిలిన సబ్జెక్టులకు బుధవారం ఉటాయని తెలిపారు. ఈ శిక్షణలో క్లాస్‌రూములో ఉపాధ్యాయులు బోధించేటప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఎలా అదిగమించాలి , బోధన ఎలా చేయాలి, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు రూపొందించడంలో ఉత్తమ పద్ధతులు తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఎంఈఓ 2 పద్మావతి శిక్షణ కార్యక్రమాన్ని తనికీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అకడమిక్ క్యాలెండర్‌ను ఫాలో కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవాడ, హైదరాబాదు సర్వీసులను నడపాలి

పీలేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

స్థానిక డిపో ఆవరణంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో విజయవాడ, హైదరాబాదు బస్సు సర్వీసులను నడపాలని కోరగా స్పందించిన డీఎం మాట్లాడుతూ విజయవాడకు ప్రయాణికుల ఆదరణ తక్కువగా ఉన్నది, హైదరాబాదుకు ఆంధ్ర, తెలంగాణ విడిపోవడంతో కొన్ని సర్వీసులు మాత్రమే నడపాలి కావున పీలేరు నుంచి హైదరాబాదుకు నడపలేమన్నారు. మరుగుదొడ్లు నూతనంగా నిర్మించాలని కోరగా త్వరలో వాటిని మోడరన్ టాయిలెట్లుగా మార్చుటకు ఉన్నతాధికారులకు పంపడమైంది. ఉన్నతాధికారుల ఆమోదం రాగానే నూతన మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తాం అని డిపో మేనేజరు బండ్లకుమార్ తెలిపారు. అలాగే ఆర్టీసీ ప్రయానికుల కోసం సుందుపల్లె, సోమల, కలకడ, పరిధిలో గిప్టు స్కీమ్ సెప్టెంబరు 27వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజరు తెలిపారు. పీలేరు, టి.సుందుపల్లె, సోమల, కలకడ మార్గంలో ప్రతి నెల 26వ తేదీన లక్కీ డ్రా ద్వారా ప్రయాణికులకు గిప్టు అందజేస్తామన్నారు. ప్రయాణికులు తమ టిక్కెట్టు వెనుక వారి పేరు ఫోన్ నెంబరు రాసి బస్సులో ఏర్పాటుచేసిన బాక్సులో వేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే అరెస్ట్‌లా?

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా ధ్వజం

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

జగన్‌సర్కార్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమం చేస్తుంటే పిరికిపందల్లా మారి విద్యార్థి సంఘాలను అనగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వే

గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

బద్వేలు పురపాలక సంఘం పరిధిలో పోషకాహార మాసోత్సవాల సందర్భంగా గాండ్లవీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపాలిటీకి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, మరియు మహిళా పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సదరు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి మరియు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. గర్భవతులు మరియు బాలింతలు ఎటువంటి ఆహారం తీసుకుంటే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారో వివరించారు. అదే విధంగా బాల్య వివాహాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిల్లలలో పోషకాహార లోపాన్ని ఎలా అరికట్టాలి తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రదమ్ సూపర్ ట్రైనర్ స్వరూప పాల్గొని అంగన్‌వాడీ కేంద్రం ప్రీ స్కూల్ నిర్వహణలో అభివృద్ధి, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుబ్బలక్షమ్మ, సీహెచ్ అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంఎస్‌కేలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

పెండ్లిమర్రి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం లోని వెల్లటూరు గ్రామంలో ఉప సర్పంచ్ టి.నాగార్జున రెడ్డి అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ బాలికల పట్ల తల్లిదండ్రులు ఎక్కువ ఆశలు పెట్టుకొని మంచిగా చదివించాలని చిన్నతనంలో వివాహాలు చేయకూడ దని తద్వారా కలిగే నష్టాలను ఆయన వివరించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ పతి మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో వివాహాలు జరిపిస్తున్నారని అలాంటి వారి సమాచారం తెలపాలని వారికి అవగాహన కల్పించాలన్నారు. మహిళా పోలీసు నందిని మాట్లాడుతూ బాల్య వివాహాల వలన శాంరీరకంగా మానసికంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేయండి

జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

జిల్లా ఎస్‌పి క్రిష్ణారావు పర్యటనలో భాగంగా మంగళవారం మదనపల్లె ఒకటవ, రెండవ, తాలూకా పోలీస్‌స్టేషన్‌లను తనిఖీ చేశారు. ఎస్‌పికి ముందుగా సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని నేరాల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా దీర్ఘకాలిక కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గంజాయి, మద్యం, అక్రమ ఇసుక, ఎర్రచందనం అక్రమ రవాణాలతో పాటు ఆసాంఘీక కార్యకలపాలపై దృష్టి సారించాలన్నారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు కదలికలపై నిఘా పెంచి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తె సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లలో రికార్డులను పరిశీలించి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు మహబూబ్‌బాషా, సత్యనారాయణ, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మట్ లేని ప్రయాణం ప్రాణాలకే ప్రమాదం

సీఐ మోహన్‌రెడ్డి

పీలేరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్తః

స్థానిక కడప మార్గంలో బోడుమల్లువారిపల్లె సమీపంలో స్థానిక సీఐ,ఎస్సైలు ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హెల్మెట్‌లేని ప్రయాణం ప్రాణాలతో చెలగాటమని ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలు నడపాలని పట్టణసీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాలు యువత హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదకరమని ప్రాణాలు పోగొట్టుకుంటూ భవిష్యత్తు లేకుండా పోతుందని ప్రమాదాలు నివారిస్తూ గతంలో జరిగిన ప్రమాదాలు ప్రాణ నష్టాలు భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని వామనాలు నడపాలన్నారు. హెల్మెట్, లైసెన్సులేని ప్రయాణం నేరమని ద్విచక్రవాహన లైసెన్సు కలిగి ఉండాలని, హెల్మెట్‌ధరించి వాహనాలు నడపాలని లేదంటే జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహుడు, వలి, రంగారావు, ఫైరోజ్ , ఖాదర్, నాగరాజు పోలీసులు పాల్గొన్నారు.

జగన్ సర్కార్‌ను ప్రజలు గద్దె దించడం ఖాయం

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

రాజంపేటలో 14వ రోజు దీక్షల్లో టిడిపి, జనసేన నేతలు ప్రజా వ్యతిరేక విధానాలతో అరాచక పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ సర్కార్‌ను ప్రజలే గద్దె దించుతారని తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు పేర్కొన్నారు. మంగళవారం రాజంపేటలో జరుగుతున్న నిరాహార దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షల్లో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు, జనసేన నేత, మాజీ ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, టిడిపి గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, కొల్లూవారిపల్లె, మేకవారిపల్లె నేతలు నలపనేని సురేంద్ర, మేకా వెంకటరమణ, గన్నే సుదర్శన్, నాగినేని పవన్, వేణు, మేకా నరసింహులు, సిద్దవటం మండల కమిటి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, టిడిపి లీగల్‌సెల్ జిల్లా నేత టి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామునిసన్నిధిలో జిల్లా జడ్జి శ్రీదేవి

ఒంటిమిట్ట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయాన్ని మంగళవారం సాయంత్రం కడపజిల్లా జడ్జి శ్రీదేవి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు ఆయనకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఈసందర్భంగా జడ్జి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర గురించి అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంగ ఒడికి గణనాథుడు

– రూ.2.20లక్షలకు స్వామి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న నాగరాజు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

పట్టణంలోని ఎన్‌జీవో కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి ఉత్సవ కమిటీ సభ్యులు బోవిళ్ల యానాదరెడ్డి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, మునయ్య, నిమ్మకాయల గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, నరసారెడ్డి, మాలెపాటి సుధాకర్, కొండారెడ్డితో పాటు పలువురు ఉత్సవ కమిటీ సభ్యులుస్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం వినాయకుని వద్ద 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామి వారి ప్రసాదాలను సాంబశివారెడ్డి అధ్యక్షతన వేలం పాటలు నిర్వహించారు. ఇందులో హోరాహోరీగా స్వామి వారి ప్రసాదాలు దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. రూ.2.20లక్షలతో స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని గానుగపెంట నాగరాజు, రూ.1.53లక్షలతో స్వామి వారి మెడలో వేసిన కరెన్సీ నోట్ల మాలను హైమావతి, రూ.1.43లక్షలకు స్వామి వారి వద్ద ఉంచిన బంగారు ఉంగరాన్ని నరసింహారెడ్డి, రూ.83వేలకు స్వామి వారి వెండి విగ్రహాన్ని సుబ్బారెడ్డి(దినేష్), రూ.50వేలకు స్వామి వారి కలశంను శివకిశోర్, రూ.55వేలకు కుంకుమ భరణి చెంచిరెడ్డి, రూ.6వేలకు పండ్లను నాగం లక్ష్మీరెడ్డి, రూ.6వేలకు వస్త్రాలను సుబ్బరాయుడు, రూ.4500లకు చెరకు గడలను మల్లేశ్వరిలు దక్కించుకున్నారు. వారికి స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి ప్రత్యేక బ్యాండ్ మేళాలతో వారి స్వగృహం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం స్వామి వారిని వివిధ రకాల ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గ్రామోత్సవంలో చిన్నా, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య రంగులు చల్లుకుంటూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

దువ్వూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

ఈనెల 30వ తేదీ నుంచి ప్రబుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఈనెల 30వ తేదీ నుంచి అక్టోబరు 29 వరకు ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారీలు తెలిపారు. 14 గ్రామ సచివాలయ పరిధిలో వాలంటీర్లు ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్నారని ఈ మేరకు ఈనెల 30 నుంచి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎడమకడలో 30న, చల్లబసాయిపల్లెలో అక్టోబరు 3న, కానగూడూరులో 4, చింతకుంట-1లో 7న, జిల్లెళ్లలో 10న, అన్నపుసాత్రపుపల్లెలో 11వ తేదీ, దువ్వూరు-1, 2లో 13న, గుడిపాడులో 16, పెద్దజొన్నవరంలో 17, ఎర్రబల్లెలో 18, కృష్ణంపల్లెలో 20, చిన్నసింగనపల్లెలలో 21, నీలాపురంలో 25, చింతకుంటలో 29వ తేదీన ఈ వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాలకు స్పెషలిస్టు డాక్టర్లు వస్తారని సచివాలయ పరిధిలోని వివిధ రకాల వ్యాధులు ఉన్న వారు వైద్య సేవలు పొందాలని తెలిఎపారు.

సంప్రదాయ ఆహారం తీసుకోండి - ఆరోగ్యవంతులుగా ఉండండి

పుల్లంపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

సంప్రదాయ వంటకాలతో కూడిన ఆహారం తీసుకొని 100 సంవత్సరాలు ఆరోగ్యవంతులుగా ఉండాలని పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి(బాబుల్‌రెడ్డి) అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం సభాభవన్‌లో జరిగిన మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పోషన్ మహా కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగిస్తూ జొన్నలు, రాగులు, సజ్జలు, నువ్వులు వంటి సంప్రదాయ వంటకాల పోషకాహారం తీసుకుని మన పెద్దలు నూరు సంవత్సరాలు జీవించేవారని, ఇప్పుడు ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడి చేతురాల ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నప్లిలలు అందరూ రక్తహీనతకు గురికాకుండా మంచి పౌష్టికాహారం తీసుకుని స్త్రీ శిశుసంక్షేమశాఖ వారు అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. బాల్యవివాహాలు జరగకుండా ఉండేందుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, అంగన్వాడివర్కర్‌లు అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. పుల్లంపేట మండలంలో అంగన్వాడి సెంటర్‌లు ఎంతో పద్ధతిగా కొనసాగుతున్నాయని దీనికంతటికి కారణం మండలంలో అంగన్వాడివర్కర్‌లు చేస్తున్న కృషి ఫలితమే అన్నారు. ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారంతో పాటు బాలింతలు, గర్భవతులకు సక్రమంగా ప్రభుత్వం అందించే అన్నిరకాలైనటువంటి సకాలంలో అందజేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పౌష్టికాహారాన్ని అందించి

పిల్లల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు పడాలని పేర్కొన్నారు. ఎసిడిపిఒ సరళాదేవి మాట్లాడుతూ పౌష్టికాహారం గురించి, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ గురించి వివరించారు. అలాగే ప్రీస్కూల్ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. అనంతరం గర్భతులకు సీమంతాలు, ఆరు నెలలు పూర్తయినవారికి అన్నప్రాసన, ప్రీ స్కూల్ పిల్లలకు పిపి-1, పిపి-2, సిలబస్‌బుక్స్, అంగన్వాడి కార్యకర్తలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. చివరగా సిడిపిఒ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలో 3 సబ్‌సెంటర్‌లు తనకు ముగ్గురు బిడ్డల్లాంటివారని, వాటిని సంపూర్ణస్థాయిలో ఎదిగేవిధంగా ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. ఈ మేరకు ప్రతిఒక్క కార్యకర్త ఇంకా ముందుకెళ్లి ఇప్పటికంటే ఇంకా ఎక్కువ శాతంలో మంచిపేరు తెచ్చుకోవాలని కొనియాడారు. యూనియన్ నాయకురాలు శ్రీలక్ష్మీ చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతృప్తిగా ఉందని అంటూ మండలంలో ప్రతిఒక్క కార్యకర్తను పేరు పేరునా కొనియాడుతూ ఇదేవిధంగా భవిష్యత్తులో పుల్లంపేట మండలంలో ఏ కార్యక్రమం జరిగినా విజయవంతం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు సారధి, సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డితో పాటు వైద్యాధికారి శేఖర్, సూపర్‌వైజర్‌లు మణెమ్మ, జయలక్ష్మీ, నిర్మలాదేవి, అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి జిల్లా కలెక్టర్

నందలూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష్ నేడు నందలూరు మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం రావడం జరుగుతుందని ఎంపిడిఒ సౌభా గ్యం తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా తమ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చునని అన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించండి : ఎస్పీ

అట్లూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

అట్లూరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గారు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్థానిక ఎస్సై కేసిరాజు. సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, 'దిశ' యాప్, మహిళలపై జరిగే నేరాలు , ఆన్ లైన్, సైబర్ మోసాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, బద్వేలు రూరల్ సి.ఐ సుదర్శన్ ప్రసాద్, అట్లూరు ఎస్.ఐ కె.సి రాజు. సిబ్బంద ఉన్నారు.

సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు

– కేఎస్ఆర్ఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ మూర్తి

వేంపల్లె, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :

సాంకేతిక విద్య అనేది ఉపాధి అవకాశాలకు దోహద పడుతుందని కేఎస్ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ శ్రీనివాసమూర్తి అన్నారు. మంగళవారం వేంపల్లెలోని కందుల ఓబుళరెడ్డి ఛారిటీస్ ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ:లో ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యలో పరిజ్ఞానం పెంచుకుంటే ఏ రంగంలోనైనా విద్యార్థులు రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఐటీఐ చదువుతున్న విద్యార్థులు మంచి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఐటీఐలో చదివిన ప్రతి విద్యార్థి ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే భావనతో 1979లో మాజీ ఎంపీ కందుల ఓబుళరెడ్డి జిల్లాలోనే మొదటిసారిగా వేంపల్లెలో ఐటీఐని స్థాపించారని చెప్పారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ శ్రీనివాసమూర్తి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణంరెడ్డిల చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ అధ్యాపకులు చంద్రశేఖర్, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు, ఉత్తమారెడ్డి, విజయభాస్కర్, వెంకటరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవం

గాలివీడు, సెప్టెంబర్ 26(ప్రభాతవార్త):

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో మేరీ మాటి మేరా దేశ్ వీరో కా వందన్ కార్యక్రమంలో ఇవాళ మన దేశ జవానులైన ఈ.చంద్రశేఖర్, బి.ధర్మారెడ్డిలను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మిలిటరీలో సైనికుల సేవ వారి పాత్ర గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలని వివరించి చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు అలవరచుకొని మంచి పౌరుడుగా ఎదగాలని సందేశం ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలను వారి జీవిత గాథలను ప్రదర్శిస్తూ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందంతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలివీడు మండల ఎంఈఓ నాగరాజు, ఎంఈఓ-2 శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొయిద్దీన్‌బాషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వారం లోగా పెండింగ్ జీతాలు చెల్లించాలి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో 2లక్షల మంది ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించలేని దుస్తితిలో జగన్ సర్కార్ ఉందని ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పిల్లి రామక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులకు గత 4 నెలలుగా చెల్లింపులు జరగలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎంఇఒ-2 అధికారులకు జీతాలు ఇప్పటికీ పడలేదని గుర్తు చేశారు. 8నెలలుగా జడ్‌పిఇఎఫ్, ఎపిజిఎల్‌ఐ ఉపాధ్యాయుల ఖాతాల్లో పడలేదని పేర్కొన్నారు. 4 నెలల పాటు జతాలు స్కమంగా చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించకపోగా సక్రమంగా జీతాలు కూడా చెల్లించకపోతే ఎలా అని ప్రశ్నించారు. సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర మాజీ కన్వీనర్ పి.ఎల్లయ్య, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ.అశోక్‌కుమార్, జిల్లా ఇన్‌ఛార్జి బివి రాఘవరెడ్డి, పి.నరసింహారావు, టి.వెంకటసుబ్బయ్య, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో చామంతి



పెండ్లిమర్రి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నంరాజుపల్లెలో సి.కె.నాగేశ్వర్‌రెడ్డి నవధాన్యం అంతర పంటలు భూమిలో కలియదున్ని భూమికి పచ్చిరొట్ట ఎరువులు అందించి కర్బన శాతం పెంచి చామంతి బుల్లెట్ రకం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చామంతి వేయడం జరిగింది. తద్వారా మంచి దిగుబడులు వస్తాయని ఆయన రైతులకు వాటి ప్రయోజనాలను వివరించారు. మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ రైతు నుంచి రైతుకు ప్రకృతి వ్యవసాయం విస్తరించడం జరుగుతోంది. చామంతి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చామంతి మీద నమ్మకం కలిగించామన్నారు. మండలంలో 940 ఎకరాలు చామంతతి రకాలు రైతులు 236 మంది సాగు చేయడం జరిగింది. ఈ ఏడాది 25% పురుగు మందులు వినియోగం తగ్గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మండల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన

రాయచోటి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:

రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్, మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతపై మంగళవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా మ్యాప్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ , హైదరాబాద్‌కు చెందిన కార్పొరేట్ ట్రైనర్ నోసిన మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం ,కృషి ,పట్టుదల ధనాత్మక ఆలోచన, ఒత్తిడిని జయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధి తో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా ఇంటర్వ్యూ సమయంలో ఎదురయ్యే ప్రశ్నలు, వాటికి సమాధానాలు పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ